# విదేశీ వ్యవహారాల రాజ్య మంత్రి శ్రీ ఎం. జే. అక్బర్ పాలేస్తీన్ పర్యటన

# (08-09 నవంబర్, 2016)

అక్టోబర్ 13, 2016

08-09 నవంబర్, 2016 లలో భారత్ మరియు పాలేస్తీన్ ల మధ్య జరగనున్న మొదటి జాయింట్ కమిషన్ మీటింగ్ (JCM) కు సహాధ్యక్షత వహించేందుకు గాను విదేశీ వ్యవహారాల రాజ్య మంత్రి శ్రీ ఎం. జే. అక్బర్ పాలేస్తీన్ వెళ్లనున్నారు. పాలేస్తీన్ పక్షం నుండి స్టేట్ ఆఫ్ పాలేస్తీన్ విదేశాంగ మంత్రి Mr రియాద్ అల్-మాలికీ ఈ సమావేశానికి సహాధ్యక్షత వహిస్తారు. భారత్ మరియు పాలేస్తీన్ ల మధ్య చారిత్రాత్మక బంధాలు వున్నాయి. ద్వైపాక్షిక బంధానికి నూతన ప్రేరణ ఇవ్వటానికి, జనవరి 2016 లో EAM పాలేస్తీనే పర్యటించినప్పుడు JCM ఏర్పరచాలని అంగీకరించారు.

ఈ JCM ఆర్ధిక, శక్తి, పర్యాటక రంగం, వ్యవసాయం, జల మరియు పర్యావరణం, విద్య, ఆరోగ్యం, IT, క్రీడలు, సంస్కృతి, మీడియా వగైరా వంటి అనేక రంగాలలో సహకారం పై చర్చిస్తుంది.

MOS 10 నవంబర్ 2016 న జోర్డాన్ రాజధాని అమ్మన్ కూడా సందర్శించి అక్కడ తన సహచరునితో మరియు ఇతర నేతలతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు.

న్యూ ఢిల్లీ
అక్టోబర్ 13, 2016